
గురువారం వేములపల్లిలో ఓటు వేసేందుకు బారులుదీరిన ప్రజలు

# మిర్యాలగూడలో 83.49శాతం పోలింగ్

**అత్యధికంగా మాడ్గులపల్లిలో 91.08, అత్యల్పంగా మిర్యాలగూడ లో 80.23 శాతంగా నమోదు**

మిర్యాలగూడ, డిసెంబర్ 1 : మిర్యాలగూడ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో 83.49 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా మాడ్గులపల్లి మండలంలో 91.08 శాతం, అత్యల్పంగా మిర్యాలగూడ మండలంలో 80.23శాతం నమోదైంది. మాడ్గులపల్లి మండలంలో 14,869 మంది ఓటర్లు ఉండగా 13,545 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములపల్లి మండలంలో 20,215 మందికి 18,328 మంది మిర్యాలగూడ రూరల్, టౌన్‌లో 1,42,676 మందికి 1,14,467 మంది, దామరచర్ల మండలంలో 39,439మందికి 34,306 మంది ఓటు వేశారు. అడవిదేవులపల్లి మండలంలో 14,192 మందికి 12,541 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 2,31,391 మంది ఓటర్లు ఉండగా 1,93,185 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

| మండలం | ఓటర్లు | పోలైన ఓట్లు | పురుషులు | స్త్రీలు | శాతం |
|---|---|---|---|---|---|
| మాడ్గులపల్లి | 14,869 | 13,543 | 6,800 | 6,743 | 91.08 |
| వేములపల్లి | 20,215 | 18,328 | 8,951 | 8,951 | 90.67 |
| మిర్యాలగూడ | 1,42,676 | 1,14,467 | 56,495 | 57,958 | 80.23 |
| దామరచర్ల | 39,439 | 34,306 | 17,139 | 17,164 | 86.98 |
| అడవిదేవులపల్లి | 14,192 | 12,541 | 6,317 | 6,224 | 88.37 |
| మొత్తం | 2,31,391 | 1,93,185 | 95,702 | 97,466 | 83.49 |

# బీఆర్ఎస్ శ్రేణుల కృషి ఫలిస్తుంది

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 1 : మిర్యాలగూడ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం రెండు నెలలుగా బీఆర్ఎస్ శ్రేణులు చేసిన కృషి తప్పకుండా ఫలిస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నమస్తే తెలంగాణతో ఆయన మాట్లాడారు. తనకు టికెట్ కేటాయించిన నాటి నుంచి ఎన్నికలు జరిగేంత వరకు గ్రామీణ, మండల, నియోజకవర్గ, పట్టణ నాయకులందరూ ఐక్యమత్యంతో అహర్నిషలు తన గెలుపు కోసం కృషి చేశారని తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.


ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


ఆర్థిక సాయం అందిస్తున్న నవీన్‌రెడ్డి

## ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, డిసెంబర్ 1 : మండలంలోని సీత్యాతండాకు చెందిన ధనావత్ రవి భార్య అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి బాధితురాలి భర్తకు శుక్రవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

# సాగర్ డ్యామ్‌పై హైటెన్షన్

**రెండో రోజూ కొనసాగుతున్న ఉద్రిక్తత**

- తెలంగాణ వైపు భారీ పోలీసు బలగాల మోహరింపు
- మరోవైపు చర్చలు నిర్వహిస్తున్న ఇరిగేషన్ అధికారులు
- ఆంధ్రా ఇరిగేషన్, పోలీసులపై నందికొండలో కేసులు నమోదు
- నేడు కేంద్రం నుంచి అదనపు బలగాలు


నాగార్జునసాగర్ డ్యామ్ ఆంధ్రా వైపు చేరుకున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

నందికొండ, డిసెంబర్ 1 : నాగార్జున సాగర్ డ్యామ్‌పై గురువారం రాత్రి ప్రారంభమైన ఉద్రిక్తత పరిస్థితులు శుక్రవారం కూడా కొనసాగాయి. ఆంధ్రా అధికారులు సుమారు వెయ్యి మంది పోలీస్ బలగాలతో గురువారం తెల్లవారుజామున డ్యామ్ గేట్లను పాడుచేశారు. డ్యామ్‌పై విధులు నిర్వహిస్తున్న తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి ఫోన్లు, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డ్యామ్‌పైకి ప్రవేశించారు. డ్యామ్ 13వ గేట్ వరకు తమదని అక్కడ ముళ్ల కంచె, బారికేడ్లు ఏర్పాటు చేసి డ్యామ్ పైన రోడ్డును మూసివేశారు. అవతల ఆంధ్రా పోలీసులు పహారా కాస్తూ డ్యామ్ పైన 13వ గేట్ అవతల ఉన్న కంట్రోల్ రూమ్‌కు తెలంగాణ అధికారులను, పోలీస్ వాళ్లను పోకుండా నిలిపివేశారు. డ్యామ్ సగ భాగం తమదని కుడి కాల్వకు నీటిని విడుదల చేసుకుంటామని, గురువారం బలవంతంగా కుడి కాల్వ గేట్లను తెరిచి 5వేల క్యూసెక్కులతో నీటి విడుదల చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వాటిని తిప్పికొట్టడానికి తెలంగాణ ప్రభుత్వం భారీగా పోలీస్ బలగాలను తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్ద మోహరించింది. సమస్యను పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులు ఆంధ్ర అధికారులతో చర్చలు నిర్వహిస్తున్నారు.

**బలగాల మోహరింపు**

ఆంధ్ర అధికారులు, పోలీస్ బలగాలు నాగార్జునసాగర్ డ్యామ్‌పైన ఉద్రిక్తత వాతావరణం నెలకొల్పడంతో పరిస్థితులను చక్కదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక, సివిల్, ఏఆర్, బెటాలియన్లతో పోలీస్ బలగాలను తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్ద మోహరించింది. వెయ్యి మంది పోలీసులు తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్ద పహారా కాస్తున్నారు.

## ఇరిగేషన్ అధికారుల చర్చలు

నాగార్జునసాగర్ డ్యామ్‌పైకి అక్రమంగా ప్రవేశించి, కృష్ణా రివర్ బోర్డు ఆదేశాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆంధ్రా అధికారులతో తెలంగాణ ఇరిగేషన్ అధికారులు శుక్రవారం చర్చలు జరిపారు. నాగార్జునసాగర్ డ్యామ్ వద్దకు శుక్రవారం ఉదయం ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ హరిరామ్, సీఈలు హమీద్ ఖాన్, ధర్మానాయక్, రమేశ్ బాబు చేరుకొని డ్యామ్ పైన పరిస్థితులను పరిశీలించి ఆంధ్రా అధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో శ్రీశైలం డ్యామ్ నిర్వాహణను ఆంధ్రా ప్రభుత్వం, నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వాహణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని నిర్ణయించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కృష్ణా రివర్ బోర్డు సూచనల ప్రకారం ఆంధ్రా రాష్ట్రానికి రావలసిన నీటి వాటాను వారికి విడుదల చేస్తున్నామన్నారు. కృష్ణా బోర్డు సూచించిన ప్రకారం 5 టీఎంసీల నీటికి బదులుగా 5.10 టీఎంసీల నీటిని అక్టోబర్‌లో విడుదల చేశామని, 2024 జనవరి నెలలో మరో 5 టీఎంసీల నీటిని విడుదల చేయవలసి ఉన్నదని తెలిపారు. నవంబర్‌లో కుడి కాల్వకు నీటి విడుదలపై ఆంధ్రా అధికారుల నుంచి వినతి లేదని, ఆంధ్రా అధికారులు కావాలనే డ్యామ్‌పై ఉద్రిక్త వాతావరణం నెలకొల్పి కుడి కాల్వకు నీటిని విడుదల చేసుకున్నారని చెప్పారు. నీటి విడుదల, డ్యామ్‌పై ఆంధ్రా అధికారుల తీరును కృష్ణా రివర్ బోర్డుకు తెలియపరిచామన్నారు. కుడి కాల్వ ద్వారా నీటి విడుదలను నిలుపుదల చేయాలని ఆంధ్రా ప్రభుత్వానికి కృష్ణా రివర్ బోర్డు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అయినా.. ఆంధ్ర ప్రభుత్వం ఆ ఆదేశాలను పట్టించుకోకుండా కుడి కాల్వకు నీటి విడుదలను కొనసాగిస్తున్నది. అయితే.. నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద పరిస్థితులను చక్కబెట్టడానికి, ఆంధ్రా అధికారులు, పోలీసులను తిప్పిపంపడానికి కేంద్ర పోలీస్ బలగాలు చేరుకుంటున్నాయి. సుమారు 300 మంది కేంద్ర బలగాలు రానున్నట్లు సమాచారం.

## ఆంధ్రా అధికారులు, పోలీసులపై కేసులు నమోదు

నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఉద్రిక్త వాతావరణం నెలకొల్పి డ్యామ్ పోలీస్ సిబ్బందిపై దాడి చేసి, సీసీ కెమెరాలు, ఫోన్లను ధ్వంసం చేసిన ఆంధ్రా అధికారులు, పోలీసులపై తెలంగాణలోని నందికొండ పైలాన్‌కాలనీలోని పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ డ్యామ్ ఇరిగేషన్ అధికారులు కేసులు పెట్టారు.


నాగార్జునసాగర్ డ్యామ్‌పై చర్చలు జరుపుతున్న తెలంగాణ ఇరిగేషన్ అధికారులు


కుడి కాల్వకు కొనసాగుతున్న నీటి విడుదల

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |